RNI: TELTEL12349

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

MSG మన సాక్షి గొంతుక

తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి :1 సంచిక : 99 పేజీలు : 6 శుక్రవారం 20 సెప్టెంబర్ 2024

Digital Edition

## తెలంగాణలో కొత్త రేషన్ కార్డుల జారీ:



**మన సాక్షి గొంతుక డెస్క్**

కొత్త రేషన్ కార్డుల జారీపై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రేషన్ కార్డుల జారీకి పటిష్టమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. కొత్త రేషన్ కార్డుల కోసం అక్టోబరు 2 వ తేదీ నుంచి దరఖాస్తులను స్వీకరించాలని సీఎం సూచించారు. రేషన్ కార్డుల జారీకి సంబంధించిన విధి విధానాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర సచివాలయంలో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు.సందర్భంగా రేషన్ కార్డుల జారీకి సంబంధించి మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, పొంగులేటి శ్రీనివాస రెడ్డి అధికారులకు పలు సూచనలు చేశారు. అర్హులందరికీ డిజిటల్ రేషన్ కార్డులు ఇవ్వడానికి సంబంధించి కసరత్తు చేశారు. ఈ అంశంపై త్వరలోనే మరోసారి సమీక్ష నిర్వహించాలని నిర్ణయించారు.కాగా, గత పదేళ్ల నుంచి తెలంగాణ రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డులు జారీ చేయని విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే తాము అధికారంలోకి వచ్చిన తర్వాత కొత్త రేషన్ కార్డులు జారీ చేస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. ఈ క్రమంలో కొత్త రేషన్ కార్డులు జారీ చేసేందుకు సిద్ధమైంది. దీంతో రేషన్ కార్డుల కోసం ఎదురుచూస్తున్న ఎంతోమంది లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.మరోవైపు, కొత్త రేషన్ కార్డుల జారీపై విధి విధానాలను కసరత్తు చేస్తోంది. తెలుగు రాష్ట్రాల్లో గ్రామీణ, అర్బన్ఏరియాలుగా వార్షికాదాయ పరిమితిని అమలు చేస్తున్నారు. దీని ఆధారంగానే తెల్ల రేషన్ కార్డును ప్రభుత్వాలు ఇస్తున్నాయి.

## వరద బాధితులను సింగరేణి సంస్థ భారీ విరాళం

**మన సాక్షి గొంతుక డెస్క్**

తెలంగాణలో వర్షాలు, వరదల కారణంగా చాలా నష్టం జరిగింది. ఈ క్రమంలో వరద బాధితులకు సామాన్యులతో పాటు సినీ, రాజకీయ ప్రముఖులు తమవంతు సాయం అందిస్తున్నారు. తాజాగా వరద బాధితులను ఆదుకునేందుకు సింగరేణి సంస్థ అధికారులు, ఉద్యోగులు ముందుకొచ్చారు.తమ ఒకరోజు బేసిక్ సాలరీ నుంచి రూ. 10.25కోట్ల విరాళం ప్రకటించారు. ఈ మేరకు (గురువారం) సచివాలయం ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, సింగరేణి సీఎం బలరాం, ఇంధనశాఖ కార్యదర్శి రోనాల్డ్ రోస్ ఆధ్వర్యంలో కార్మిక సంఘాల నాయకులు సీఎం రేవంత్‌కు విరాళం చెక్కును అందజేశారు. తెలంగాణ ప్రజల కోసం ప్రభుత్వం తీసుకుంటున్న సహాయ చర్యలకు తోడ్పాటుగా ఒకరోజు వేతనాన్ని విరాళంగా ప్రకటించామన్నారు.



## రైతులకు కాంగ్రెస్ ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి

**మన సాక్షి గొంతుక డెస్క్**

రుణమాఫీ కోసం పోరాడుతున్న రైతులను అరెస్టు చేయడం దారుణమని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ తెలిపారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్'లో పోస్టు చేశారు. రైతులకు కాంగ్రెస్ ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. చలో ప్రజాభవన్కు పిలుపునిచ్చిన వారి అరెస్టును ఖండిస్తున్నామన్నారు. రైతులు, సంఘాల నేతలను పోలీసు స్టేషన్లలో నిర్బంధించడం దారుణమని చెప్పారు. అక్రమంగా నిర్బంధించిన అన్నదాతలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఒకేసారి రూ.2 లక్షల రుణమాఫీ హామీ ఇచ్చి మోసం చేసినందునే ఆందోళన చేస్తున్నార... పేర్కొన్నారు. రైతుల సంఘటిత శక్తి ముందు ప్రభుత్వం తలవంచక తప్పదని కేటీఆర్ తెలిపారు.



## స్కిల్ యూనివర్సిటీకి రూ.100 కోట్ల నిధులు



**మన సాక్షి గొంతుక డెస్క్**

ముచ్చర్లలో తెలంగాణ సర్కారు ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేస్తున్న యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీకి సంబంధించి సీఎం రేవంత్ రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారు. స్కిల్స్ యూనివర్సిటీ నిర్వహణ కోసం రాష్ట్ర ప్రభుత్వం తరఫున రూ. 100 కోట్ల నిధులు కేటాయిస్తున్నట్లు ప్రకటించారు. సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ బోర్డు సమావేశం రంగారెడ్డి జిల్లా ముచ్చర్లలో తెలంగాణ సర్కారు ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేస్తున్న యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీకి సంబంధించి సీఎం రేవంత్ రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారు. స్కిల్ యూనివర్సిటీ నిర్వహణ కోసం రాష్ట్ర ప్రభుత్వం తరఫున రూ. 100 కోట్ల నిధులు కేటాయిస్తున్నట్లు ప్రకటించారు. సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ బోర్డు సమావేశం గురువారం జరిగిం సమావేశంలో యూనివర్సిటీ చైర్మన్ ఆనంద్ మహీంద్రా, మంత్రి శ్రీధర్ బాబు, కో–చైర్మన్ శ్రీనిరాజు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, వివిధ రంగాల పారిశ్రామికవేత్తలు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. తెలంగాణ యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీకి సంబంధించిన కీలక అంశాలను పారిశ్రామికవేత్తలకు అధికారులు వివరించారు. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. స్కిల్స్ యూనివర్సిటీ పూర్తి స్థాయి నిర్వహణ కోసం కార్పస్తెలంగాణ యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీకి సంబంధించిన కీలక అంశాలను పారిశ్రామికవేత్తలకు అధికారులు వివరించారు. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. స్కిల్స్ యూనివర్సిటీ పూర్తి స్థాయి నిర్వహణ కోసం కార్పస్ ఫండ్ ఏర్పాటుకు కార్పొరేట్లు ముందుకు రావాలని ఆయన కోరారు. ప్రతి ఒక్కరూ తమకు తోచిన విధంగా యూనివర్సిటీకి సహాయం అందించాలని పిలుపునిచ్చారు. తెలంగాణ నుంచి ప్రపంచ స్థాయిలో నైపుణ్యాలు కలిగిన యువతను అందించాలన్న తన ఆలోచనను వివరించారు.సీఎం రేవంత్ రెడ్డి ప్రతిపాదనను తెలంగాణ యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ చైర్మన్ ఆనంద్ మహీంద్రా స్వాగతించారు. తెలంగాణ యువతకు నైపుణ్యాలు అందించాలన్న ఈ మహత్తర ఆలోచనను నేరవేర్చడంలో భాగస్వామ్యం అవ్వడం గర్వంగా ఉంది అన్నారు. అలాగే, సీఎం రేవంత్ రెడ్డి గొప్ప విజన్ ఉన్న నాయకుడని కొనియాడారు. ఆయన విజన్ను నమ్మి, యూనివర్సిటీ బోర్డు చైర్మన్ పదవిని సంతోషంగా స్వీకరించాను అన్ని తెలిపారు. ఈ సమావేశంలో ఈ ఏడాదిలో ప్రారంభించనున్న పలు కోర్సుల వివరాలను పారిశ్రామికవేత్తలకు వివరించారు. ఈ సమావేశంలో పాల్గొన్న పరిశ్రమ ప్రతినిధులు యూనివర్సిటీ అభివృద్ధి పట్ల పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

## జమిలి ఎన్నికలపై కేంద్ర కమిటీ కిషన్ రెడ్డి


**మన సాక్షి గొంతుక డెస్క్**



2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా భారత్ నిరంతరం ఎన్నికలతో డెవలప్మెంట్కు ఆటంకం సాధారణ నిర్ణయాలు కూడా తీసుకోలేని పరిస్థితి జమిలి ఎన్నికలతో దేశ వ్యాప్తంగా ఒకేసారి ఎన్నికలుఅన్ని పార్టీలు సహకరిస్తాయనే ఆశతో ఉన్నాం వివరాలు వెల్లడించిన కేంద్ర మంత్రి కిషన్రెడ్డి. జమిలి ఎన్నికల నిర్వహణ అమలుకోసం కేంద్రం ఓ కమిటీని ఏర్పాటు చేయనుందని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్రెడ్డి తెలిపారు. దేశవ్యాప్తంగా అయిదేండ్ల పాటు ఏదో ఒకచోట పోలింగ్ జరుగుతున్నందున ఎన్నికల కోడ్ అమల్లో ఉండటం, తద్వారా విధానపరమైన నిర్ణయాలు తీసుకోలేక ప్రభుత్వ నిర్ణయాలకు ఆటంకంగా మారాయన్నారు. కొన్నిసార్లు సాధారణ నిర్ణయాలు కూడా తీసుకోలేని పరిస్థితి ఏర్పడినట్లు చెప్పారు. ఢిల్లీలో ఆయన గురువారం మీడియాతో మాట్లాడుతూ.. 2047 నాటికి దేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా నిలపాలన్న లక్ష్యంతో పనిచేస్తున్న కేంద్ర ప్రభుత్వం.. అసెంబ్లీలు, పార్లమెంటుకు జరుగుతున్న ఎన్నికలకు ఫుల్స్టాప్ పెట్టి.. జమిలి ఎన్నికలు జరపాలని నిర్ణయించడం స్వాగతించదగిన పరిణామం అన్నారు.

## మద్యం పాలసీకి మంత్రిమండలి ఆమోదం

**మన సాక్షి గొంతుక డెస్క్**



అమరావతిలోని సచివాలయంలో (బుధవారం) ఏపీ మంత్రిమండలి భేటీ అయ్యింది. సీఎం చంద్రబాబు అధ్యక్షతన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి మండలి సభ్యులు కూడా ఈ భేటీలో పాల్గొన్నారు. ఈ సారి భేటీలో మంత్రి మండలి కీలక నిర్ణయాలు తీసుకుంది. వివిధ రాష్ట్రాల్లో అధ్యయనం చేసి తీసుకొచ్చిన మద్యం పాలసీకి మంత్రిమండలి ఆమోదం తెలిపింది.ఇక దీపావళి నుంచి మహిళలకు కానుక ఉచిత వంట గ్యాస్ ఇచ్చే పథకానికి మంత్రి వర్గం ఆమోదం తెలిపింది. బీసీలకు చట్ట సభల్లో 33 శాతం రిజర్వేషన్లు కల్పించాలని మంత్రి మండలి సమావేశంలో తీర్మానం చేశారు. కూటమి ప్రభుత్వం వంద రోజుల పాలనలో తీసుకున్న నిర్ణయాలు, మంత్రుల గ్రాఫ్, ఎమ్మెల్యేల వ్యవహార శైలిపై ఇంటింటికీ వెళ్లి కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

## అదానీ గ్రూప్ భారీ విరాళం

**మన సాక్షి గొంతుక డెస్క్**



సెప్టెంబరు మొదటి వారంలో సంభవించిన వరదలు ఏపీలోని పలు ప్రాంతాలను అతలాకుతలం చేశాయి. 40 మందికి పైగా మృత్యువాతపడ్డారు. లక్షలాది ఎకరాల్లో పంట నష్టం జరిగింది. తీవ్రస్థాయిలో ఆస్తి నష్టం చోటుచేసుకుంది. ఈ నేపథ్యంలో సీఎం రిలీఫ్ ఫండ్ కు భారీగా విరాళాలు అందుతున్నాయి. తాజాగా అదానీ గ్రూప్ భారీ విరాళం ప్రకటించింది. వరద బాధితుల సహాయార్థం రూ.25 కోట్లు అందిస్తున్నట్టు అదానీ ఫౌండేషన్ చైర్ పర్సన్ డాక్టర్ ప్రీతి అదానీ ప్రకటించారు.క్రమంలో నేడు ఏపీ సీఎం చంద్రబాబును కలిసిన అదానీ పోర్ట్స్ ఎండీ కరణ్ అదానీ రూ.25 కోట్ల విరాళం తాలూకు పత్రాలు అందించారు. దీనిపై చంద్రబాబు స్పందిస్తూ.. అదానీ ఫౌండేషన్ చైర్ పర్సన్ ప్రీతి అదానీకి, అదానీ పోర్ట్స్ ఎండీ కరణ్ అదానీకి కృతజ్ఞతలు తెలియజేశారు. వరద బీభత్సంతో కుదేలైన రాష్ట్ర ప్రజల జీవితాలను మళ్లీ నిలబెట్టడంలో మీ విరాళం ఎంతో ఉపయుక్తంగా ఉంటుంది అంటూ అదానీ గ్రూప్ ను ఉద్దేశించి చంద్రబాబు ట్వీట్ చేశారు.

# అక్రమ అరెస్టులు

**మన సాక్షి గొంతుక న్యూస్ సెప్టెంబర్ 19**




సిపిఎం జనగామ జిల్లా కార్యదర్శి మూకు కనకారెడ్డి రైతు సంఘం జిల్లా కార్యదర్శి ముఖ్య చందు నాయక్ జిల్లా నాయకులు రమావత్ విద్యా నాయక్ జనగామ రైతు సంఘం పట్టణ కార్యదర్శి మంగ బీరయ్య అక్రమ అరెస్టులను ఖండించండి.సిపిఎం కానీ తెలంగాణ రైతు సంఘం గాని ఎలాంటి రైతు ఆందోళన కార్యక్రమాలకు పిలుపు ఇవ్వలేదు అయినప్పటికినీ అకారణంగా నిన్న అర్థ రాత్రి 12 గంటల తర్వాత జనగామ పోలీసులు నాయకులను అక్రమ అరెస్టు చేసి స్టేషన్లో నిర్వహించారు. పోలీసుల తీరును ఖండిస్తూ ప్రజలు ప్రజాసామికవాదులు జనగామ పోలీస్ స్టేషన్ రావలసిందిగా కోరుతున్నాం.దేవరుప్పుల మండలంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సింగార రమేష్ రైతు సంఘం నాయకులు వెంకట్ రెడ్డి చిల్పూర్ మండలంలో సిపిఎం మండల కార్యదర్శి సాదం రమేష్ తో పాటు మరికొంతమంది రైతులను అక్రమంగా అరెస్టు చేసి స్టేషన్లలో నిర్బంధించారు.

# వీరభద్ర స్వామి ఆలయ నిర్మాణానికి 51000 విరాళం

**విరాళం అందించిన జెడ్ పి టి సి కాంటెస్ట్ పో రెడ్డి మల్లారెడ్డి**



**మన సాక్షి గొంతుక లింగాల గణపురం న్యూస్ సెప్టెంబర్ 19**

జనగామ జిల్లా లింగాల గణపురం మండల కేంద్రంలో శ్రీ వీరభద్ర స్వామి ఆలయా నిర్మాణానికి తన వంతు సహాయంగా అడిగిన వెంటనే 51 వేల రూపాయలు విరాళంగా అందించాడు కమిటీ సభ్యులు సత్యనారాయణ వెంకటేష్ బిక్షపతి లక్ష్మీనారాయణ రాజా రవీందర్ రెడ్డి నాగరాజు వీరస్వామి వీరయ్య తదితరులు పాల్గొన్నారు

# స్థానికులకే కోల్డ్ స్టోరేజ్ లో "ఉపాధి అవకాశం కల్పించాలి"

**-వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజుకు వినతి సమర్పించిన**

**-14వ డివిజన్ కారల్ మార్క్స్ నగర్ కమిటీ సభ్యులు**



వరంగల్, సెప్టెంబర్ 19 (మన సాక్షి గొంతుక):

వరంగల్ జిల్లా వర్ధన్నపేట నియోజకవర్గం 14వ డివిజన్ ఏనుమాముల లోని కారల్ మార్క్స్ నగర్ పరిధిలో నూతనముగా ప్రారంభించబడుచున్న కోల్డ్ స్టోరేజ్ లో పలు విధములైన ఉపాధి 100 శాతం పనులు స్థానిక కారల్ మార్క్స్ నగర్ లో నివాసం ఉంటున్న పేద మధ్యతరగతి కుటుంబాలకు కేటాయించాలని గురువారం వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపిఎస్ అధికారి కేఆర్ నాగరాజు ను కారల్ మార్క్స్ నగర్ వాసులు మర్యాదపూర్వకంగా కలిసి వినతి సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గంగారపు బాబు, ఆరేపల్లి లింగస్వామి, ఎలికట్టే బాబు, ఎస్ కె అప్సర్, ఎర్ర యాకయ్య, సుక్క ఏసు తదితరులు పాల్గొన్నారు.

# నిమజ్జనానికి భద్రాచలం బయలుదేరిన ముదిరాజ్ సంఘం

**సెప్టెంబర్19 మన సాక్షి గొంతుక**



ఆత్మకూరు(ఎం)మండల పరిధిలోని తుక్కాపురం గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు ముగించుకొని నిమజ్జనం చేయడానికి ముదిరాజ్ సంఘం నాయకులు భద్రాచలం బయలుదేరారు,వారి వెంట తాజా మాజీ సర్పంచ్ దయ్యాల రాజు, తాజా మాజీ ఉప మారుపాక అంజయ్య వెళ్లారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుపుకొని 9 రోజులు నిత్యం పూజలు అందుకున్న గణపయ్యని భక్తి శ్రద్ధలతో ముదిరాజ్ సంఘం సభ్యులు,గ్రామ ప్రజలు దర్శనం చేసుకొని మొక్కులు మొక్కుకున్నారు,సిద్ధి బుద్ధి ప్రసాదించాలని కోరుకున్నారు, కల్వల నర్సింహ,సత్తయ్య, శ్రీకాంత్,సంపత్,మేడబోయిన నర్సింహ,పొన్నగాని దేవేందర్,బడికే శ్రీశైలం,కవిడే స్వామి,బద్దుల రామచంద్రు,శ్రీరామోజు కిషన్,కొండే బిక్షం తదితరులు పాల్గొన్నారు.

# మండల ఓటర్ లిస్ట్ పై సమీక్షా సమావేశం

**మన సాక్షి గొంతుక ప్రతినిధి,/మల్యాల**



మల్యాల మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయంలో గురువారం ఎంపీడీవో స్వాతి ఏర్పాటు చేసిన సమావేశంలో మండలంలోని గ్రామల వారిగా ఓటర్ లిస్ట్ పై అభ్యంతరల సమీక్ష సమావేశంలో మల్యాల మండల భారతీయ జనతా పార్టీ ప్రధాన కార్యదర్శి గాజుల మల్లేశం, పాల్గొనడం జరిగింది.

# మత్తడిని పేల్చివేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి

**మన సాక్షి గొంతుక, సెప్టెంబర్ 19. (చెన్నూర్)**



చెన్నూరు మండలంలోని జాతీయ రహదారి పక్కనే ఉన్న శనగ కుంట చెరువు మత్తడిని డిటోనేటర్లతో పేల్చి వేసిన ప్రాంతాన్ని ఈ రోజు సిపిఎం బృందం పర్యటించి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా బోడెంకి చందు సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మాట్లాడుతూ. ఈ చేరువుపై ఆధారపడి వ్యవసాయం చేస్తున్న రైతులు, మత్స్యకారుల తమ జీవనోపాధికి నష్టం జరిగే విధంగా దుండగులు వ్యవరించారు. చెన్నూర్ పట్టణ కేంద్రంలో గత కొన్ని సం.రాలుగా రాజకీయ నాయకులు, కొంత మంది ప్రజా ప్రతినిదులు ప్రభుత్వ భూములు, చేరువులు, చెరువు శిఖం భూములు, అసైన్డ్ మెంట్ భూములు, కాల్వలు ఆక్రమించుకొని వెంచర్లు పెట్టి అమాయకులకు అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్నారు. ఈ చెరువుపై కబ్జాదారుల కన్నుపడి క్రమక్రమంగా అక్రమాలకు గురికావడం జరిగింది. ఈ క్రమంలో చెరువు మత్తడిని డిటోనేటర్లతో పేల్చి నీళ్ళు లేకుండా చేసి కబ్జాలు చెయ్యాలనే కుట్రలు జరుగుతున్నట్లుగా కనిపిస్తున్నది. డిటో నేటర్లతో మత్తడిని పెల్చివేసిన వారికి రాజకీయ అండ, పలుకుబడి కల్గిన వ్యక్తుల అండ దండలు లేకుండా జరిగే పనే కాదు?మత్స్యకారులు వేసిన మూడు లక్షల చాప పిల్లలు బయటకు వెళ్లిపోవడంతో వందలాది మంది మత్స్యకారుల జీవనోపాధి పోయింది. మరో ప్రక్క రైతుల భూములకు సాగు నీరు అందే పరిస్థితులు లేకుండా పోయాయి. మత్తడి పీల్చివేసి ప్రభుత్వానికి, రైతులకు, మత్స్యకారులకు నష్టం చేసిన వాళ్ళు ఎంతటి వారైనా కఠినంగా శిక్షించాలి. అదేవిధంగా నష్టపోయిన మత్స్యకారులకు, రైతులకు నష్టపరిహారం చెల్లించాలని సిపిఎం డిమాండ్ చేస్తుంది. ఈ కార్యక్రమంలో సిడం సమ్మక్క, రాత్రి పెల్లి నగేష్, కామెర మధుకర్, భోగె సత్యం, మనుమండ్ల అనసూర్య, జిమ్మిడి శ్యామల తదితరులు పాల్గొన్నారు.

# వైద్య కళాశాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జగిత్యాల**




జగిత్యాల ప్రభుత్వాలు మెడికల్ కళాశాలలో కలెక్టర్ బి సత్యప్రసాద్ గురువర్ ఆకస్మాకికంగా తనకి చేశారు ఈ సందర్భంగా స్టాఫ్ డీటెయిల్స్ డిజిటల్ ల్యాబ్, మ్యూజియం లైబ్రరీ కళాశాల లోని తరగతి గదులు కళాశాల విద్యార్థులకు ఎంతమంది ఉన్నారో అని కళాశాల ప్రిన్సిపల్ ఎస్ఎస్ ఖాద్రి ని అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా నూతనంగా నిర్మిస్తున్న మెడికల్ కళాశాల భవనాన్ని కూడా పరిశీలించారు.కళాశాల హాస్టల్ ని కూడా సందర్శించారు. ఇందులో సంబంధిత సిబ్బంది వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ అర్చన డాక్టర్ డేవిడ్ ఆనంద్ డాక్టర్ కళా శిల్ప పాథాలజీ ఆర్ అండ్ బి శ్రీనివాస్ అధ్యాపకులు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# బాపురే బాప్ 'బాంబుల మూల కారకుణ్ణి' వదలద్దు

**- బీఆర్ఎస్ నాయకుడు రాజా రమేష్ డిమాండ్**




**మన సాక్షి గొంతుక, సెప్టెంబర్ 19(చెన్నూర్)**

చెన్నూర్ పట్టణంలోని శనిగకుంట మత్తడిని పేల్చివేసిన కూలీలను వదిలి పేల్చివేతకు ఆజ్యం పోసిన అధికారపార్టీ నేతలను అరెస్టు చేయాలని బీఆర్ఎస్ నాయకుడు రాజా రమేష్ బాబు అన్నారు. ఈ సందర్భంగా గురువారం రోజున శనిగకుంట చెరువు మత్తడి బాంబులు పెట్టి ధ్వంసం చేసిన ప్రాంతాన్ని పరిశీలించి, అనంతరం చెన్నూరు పట్టణంలోని చెన్నూరు ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వ్యవసాయానికి ప్రధాన ఆధారమైన చెరువు మత్తడిని అధికారపార్టీ నేతలు కుట్ర పన్ని ధ్వంసం చేయడం దారుణమని, దీనిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఆయన తెలిపారు. సంఘవిద్రోహ శక్తుల వలే బాంబులు వినియోగించి మత్తడి ధ్వంసం చేసిన వారిని వెంటనే అరెస్ట్ చేసి శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి అదేశాలతోనే పోలీసులు తప్పుడు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారని, మత్తడిని బాంబులు పెట్టి ధ్వంసం చేసిన కాంగ్రెస్ నాయకులను కాపాడుకోవాలని చూస్తున్నారని రమేష్ ఆరోపించారు. చెన్నూరులో బాల్క సుమన్ హయాంలో చెరువులను అభివృద్ధి చేస్తే ఇప్పుడు కాంగ్రెస్ హయాంలో చెరువులు పేలుస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికార పార్టీ నేతలను కాపాడుకునేందుకే కాంగ్రెస్ నాయకులు చెన్నూరు అభివృద్ధి ప్రదాత బాల్క సుమన్ ను బద్నామ్ చేస్తున్నారని, ఇలాంటి అసత్యపు ఆరోపణలను చేస్తే సహించేది లేదని ఆయన హెచ్చరించారు. ఈ కేసులో చెన్నూర్ పోలీసులు తప్పు చేసిన వారిని కాకుండా వేరే వారిపై కేసులు నమోదు చేసి చేతులు దులుపుకునే ప్రయత్నం చేస్తే సహించేది లేదని, రామగుండం సీపీ దృష్టికి తీసుకువెళ్లి బాంబుల మూల కారకులకు శిక్ష పడేలా చేస్తామని రాజా రమేష్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో చెన్నూరు మున్సిపల్ కౌన్సిలర్లు రెవెళ్లి మహేష్, తుమ్మ రమేష్, జగన్నాథుల శ్రీనివాస్, దోమకొండ అనిల్, బీఆర్ఎస్ నాయకులు ఎండీ ఆరిఫ్, బోగే భారతి, నాయిని సతీష్, మేడ సురేష్, తిరుపతి, సురేష్, తాడికొండ సురేష్, మరియు తదితరులు పాల్గొన్నారు.

## కొండగట్టు లో విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో వినతి



**గుట్టపై అక్రమ వసూళ్లలను ఆపాలి...**

**కొబ్బరికాయ కొట్టె స్థలం, కేశకాండనం వద్ద పైసా వసూల్**

**పూజ సామాగ్రి వద్ద అధిక రేటుకు అమ్మకాలు అంతరించి పోతున్న మునులగుహ, సీతమ్మ కన్నీటి గుంత..**

**ఔట్సోర్సింగ్ ఉద్యోగుల అవకతవకలు విచారణ చేపట్టాలి.... వి హెచ్ పి**

**మన సాక్షి గొంతుక ప్రతినిధి / మల్యాల**

తెలంగాణలో ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన మల్యాల మండలం ముత్యంపేట-కొండగట్టులో శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానం పార్కింగ్ టికెట్ల రూపంలో భక్తులపై భారం మోపుతున్న ఆలోచన రద్దు చేయాలని విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో కొండగట్టు ఈవో కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. కొండగట్టు పై అనేక సమస్యలు ఉన్నాయని ఇక్కడ జరుగుతున్న అవినీతిని ఈవో దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారించాలని ఈవో ని కోరడం జరిగింది. గుట్ట పైన నీటి సమస్య, కేశకాండనం,పారిశుద్యం మరుగుదొడ్లు, మరియు ఔట్సోర్సింగ్ అవక తవకల పై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. పార్కింగ్ వసూలు రద్దు చేయనీ పక్షంలో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో యాగండ్ల లక్ష్మీనారాయణ. బిజెపి మండల ప్రధాన కార్యదర్శి గాజుల మల్లేశం. బుధారపు శంకర్. బొడిగె సురేష్. పొనగంటి గౌతమ్ రాజ్. పాల్గొన్నారు

## పార్టీ వ్యతిరేకులను సస్పెండ్ చేయాలి...

**డిసిసి అధ్యక్షుడికి మద్దతుగా...నిలిచిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు**



**ప్రజా గొంతుక /బచ్చన్నపేట మండలం**

కాంగ్రెస్పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న వారిని, వ్యతిరేకంగా పనిచేస్తున్న వారిని వెంటనే అధిష్టానం సస్పెండ్ చేయాలనిబచన్నపేట మండల అధ్యక్షులు నూకల బాల్ రెడ్డి అన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూసెప్టెంబర్ 17న కలెక్టర్ ఆఫీస్ ఆవరణంలో జరిగిన ప్రజా పాలన దినోత్సవసభలో డిసిసి అధ్యక్షులు, నియోజకవర్గ ఇంచార్జి కొమ్మూరి ప్రతాపరెడ్డి ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పిలిస్తే వేదికపై వెళ్లి కూర్చొని కార్యక్రమం లో భాగంగా తెలంగాణ రాష్ట్ర గీతం ఆలపించిన సమయం లో బీర్ల ఐలన్న , కొమ్మూరి ప్రతాప్ రెడ్డి తో పాటు మాంసంపల్లి లింగాజి ఉన్నారు . ప్రభుత్వ విప్ ప్రభుత్వం చేస్తున్న మంచి పనులను ప్రజలకు వివరిస్తూ ప్రసంగం చేస్తున్న సమయంలో సభ సజావుగా సాగుతుందని కుట్ర పన్ని కొమ్మూరి ప్రతాపరెడ్డి సభా వేదికపై ఏ ప్రోటోకాల్ ప్రకారం కూర్చున్నారని కాంగ్రెస్ అసమ్మతి నేతలు అయినటువంటి ఎర్రమల్ల సుధాకర్, మాసంపల్లి లింగాజీ కలిసి నానా రభస చేసి ప్రజాపాలన దినోత్సవాన్ని సజావుగా జరగకుండా చేయాలనే ఉద్దేశంతోనే సభా ప్రాంగణంలోకి వచ్చి గొడవ చేస్తుండడం తో స్వయంగా స్టేజ్ పై నుండి కొమ్మూరి ప్రతాపరెడ్డి వచ్చి తన అనుచరులను అందరినీ సముదాయించి ప్రభుత్వ ప్రజా పాలన దినోత్సవం సజావుగా సాగే విధంగా చూడాలని ఎలాంటి గొడవలు చేయకూడదని వారికి నచ్చజెప్పి వెళ్లి ప్రజల మధ్యలో కూర్చొని ప్రభుత్వ కార్యక్రమాన్ని సజావుగా జరగడంలో ముఖ్య భూమిక పోషించారు.కాంగ్రెస్ పార్టీ అసమ్మతి నేతలైన లింగాజి, ఎర్రమళ్ళ సుధాకర్, గత శాసనసభ ఎన్నికల నుండి కాంగ్రెస్ పార్టీలోనే ఉంటూ బిఆర్ఎస్ పార్టీకి తొత్తులుగా మారి ఇక్కడి సమాచారాన్ని అంతటిని వారికి చేరవేస్తూ, గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఓడిపోవడానికి ప్రధాన కారకులై కాంగ్రెస్ పార్టీని విచ్ఛిన్నం చేయడానికి కంకణం కట్టుకున్న విధంగా పార్టీని అప్రతిష్ట పాలు చేస్తూన్నారు. ఇలాంటి వారు కాంగ్రెస్ పార్టీ లో ఉండడం ఎప్పటికైనా హానికరం, జనగామ నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ వీరి వలన చాలా నష్టపోతుంది. పార్టీ వ్యతిరేకులైనటువంటి వారిని వెంటనే సస్పెండ్ చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ నిడిగొండ శ్రీనివాస్, మహిళా కాంగ్రెస్ విభాగం మండల అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి,జిల్లెల్ల దయాకర్ రెడ్డి, నీల రమేష్, ఎస్సీ సెల్ అధ్యక్షులు మహేందర్, ఓబిసి సెల్ వైస్ ప్రెసిడెంట్ చెరుకూరి శ్రీనివాస్, జ్యోతి భాస్కర్, అక్కిరెడ్డి శ్రీధర్, చల్లా రమేష్ రెడ్డి, ఆముదల మల్లారెడ్డి ,జంగిలి స్వామి ,యూత్ కాంగ్రెస్ మండల నాయకులు ఎద్దు హరీష్, మధుసూదన్ రెడ్డి, కనకయ్య, బాల్నే రాజేష్,జార్జి,రాజేష్, మూల రాజిరెడ్డి, వడేకోల్ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.